జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 1 ఆగస్టు 2026
పేజీలు : 8

# జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలు



## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు,బహిరంగ సభలు నిర్వహించరాదు

ఎస్పీ డా. జి. జానకి షర్మిల

# ఓపెన్ యూనివర్సిటీ పోస్టర్ విడుదల



అంబేద్కర్ యూనివర్సిటీ పోస్టర్లు శుక్రవారం విడుదల చేశారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్ మరియు కళాశాల బోధనా సిబ్బంది కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్ల పోస్టర్ ను శుక్రవారం కళాశాలలో విడుదల చేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చేరడానికి ఆగస్టు 7 చివరితేదీ అని దూరవిద్యలో డిగ్రీ చదవాలనుకునే అభ్యర్థులు ఆగస్టు 7వ తేదీలోగా అన్ లైన్ ద్వారా దరఖాస్తు



# జిల్లా జైలును సందర్శించిన జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్



సెక్యూరిటీ రివ్యూ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబా ద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ జిల్లా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జైలు సిబ్బంది జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించి ఆహ్వానించారు. అ నంతరం జైలు ఇన్చార్జ్ సూపరింటెండెంట్ పి. గోపిరెడ్డి పూల మొక్కను అందజేసి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు.అనంతరం జిల్లా ఎస్పీ జైలు ఆవరణను పూర్తిగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఖైదీల బ్యారక్‌లు (గదులు), జైలు ఆసుపత్రి, వంటశాల, పరిపాలనా విభాగాలు, ఇతర గదులను తనిఖీ చేశారు. జైలు ప్రహరీ గోడ, భద్రతా గోడలు, ప్రధాన ప్రవే శ ద్వారం, వాచ్ టవర్లు, భ ద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి, భద్రతా ప్రమా ణాలు ఎల్లప్పుడూ పటిష్టం గా ఉండేలా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వ్య వహరించాలని సూచించారు. ఖైదీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు నాణ్యతతో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలు

## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు,బహిరంగ సభలు నిర్వహించరాదు

## ఎస్పీ డా. జి. జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 30 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని ఆగస్టు 1 నుండి 31 ఆగస్టు వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సెక్షన్--30 అమలులో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు లేదా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు లేదా సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రసారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని, సభలు, సమావేశాలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహణ

## ప్రజల భద్రత కోసం జీవితాన్ని అంకితం చేసిన పోలీసు సిబ్బంది సేవలు చిరస్మరణీయం

## ఎస్పీ డా. జి. జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 31 ,( ప్రజాజ్యోతి )**నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయం (డీపీఓ)లో పోలీసు శాఖలో సుదీర్ఘకాలం విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వారికి శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం అంకితభావంతో పనిచేసే అత్యంత బాధ్యతాయుతమైన సేవ అని అన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొంటూ శాంతిభద్రతల పరిరక్షణలో, నేర నియంత్రణలో, ప్రజలకు భరోసా కల్పించడంలో పోలీసు సిబ్బంది అందించిన సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ప్రభుత్వ విధులకు మాత్రమే ముగింపు అని, సమాజ సేవకు కాదని పేర్కొంటూ, తమ అనుభవాన్ని యువతకు, సమాజానికి పంచుతూ మార్గదర్శకులుగా కొనసాగాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన డీఎస్బీ నిర్మల్‌కు చెందిన ఎస్ఐ ఎం. నరసయ్య, నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ ఎం. తారాచంద్ (1764), బాసర పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ వై. గంగాధర్ (480), లక్ష్మణచాందా పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎల్. శంకర్ (2388)లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, పోలీసు శాఖకు వారు అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) ఎం.డి. యూనుస్ అలీ, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ, నిర్మల్ టౌన్ సీఐ సమ్మయ్య, ఆర్ఐ రామ్‌నిరంజన్, ఆర్ఎస్ఐ రామకృష్ణతో పాటు జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, పోలీసు సిబ్బంది, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పరామర్శ



**సోనాల, జూలై 31 ( ప్రజాజ్యోతి ):** బజార్హత్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు చిలుకూరి భోజన్న గారి తల్లి గత కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకుని సోనాల మండల కాంగ్రెస్ నాయకులు వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గాజుల పోతన్న, సీనియర్ నాయకులు కసిరే పోతున్న, గుడాల అనీష్, చౌహాన్ హరి సింగ్, జంగాల భోజన్న, మునేశ్వర్ సోమన్న, బాశెట్టి సుదర్శన్ పాల్గొన్నారు.

# సస్పెండ్ చేసిన వైద్య సిబ్బందిని వెంటనే విధుల్లోకి చేర్చుకోవాలి

రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసచారి

ఖానాపూర్ ఆసుపత్రి ముందు నిరసన



**ఖానాపూర్ జూలై 31( ప్రజా జ్యోతి )** కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అకారణంగా ఒక డాక్టర్ తో పాటు ఇద్దరు నర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం జరిపారు సస్పెండ్ చేసిన వైద్య సిబ్బందిని వెంటనే వీధిలోకి చేర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసాచారి డిమాండ్ చేశారు ప్రజా ఆరోగ్యాల కోసం సమయ భారాన్ని చూడకుండా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది అంటే చులకన అయిపోయిందని ఆరోపించారు బేషరతుగా సస్పెండ్ చేసిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు ఈ నిరసన కార్యక్రమంలో శ్రీమతి సంజిత నర్సింగ్ గ్రేడ్ 2 తో పాటు సుజాత స్వరూప మమత షఫీనా పుష్ప శ్రీలత విజయ్ కుమార్ తిరుమల తదితరులు పాల్గొన్నారు

# ఖానాపూర్ మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



**ఖానాపూర్ జూలై 31( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా రాష్ట్ర,జిల్లా సంఘాల సమక్షంలో శుక్రవారం జరిగింది కార్యవర్గానికి గౌరవ అధ్యక్షుడు గుగ్గిళ్ళ ఎల్లయ్య అధ్యక్షులుగోపి రాజశేఖర్ ఉపాధ్యక్షులువరుణ్ బట్టు ప్రధాన కార్యదర్శి దొనకంటి శ్రీను కోశాధికారి.రాజేష్ ఉప కోశాధికారినర్రా మహేందర్ సంయుక్త కార్యదర్శి విమల్ సహాయ కార్యదర్శిపెద్దోడు వర్కింగ్ ప్రెసిడెంట్.సోల్లు నవీన్ కుటుంబ భరోసా ఇంచార్జ్:ఎలిగేటి మల్లేష్ కోర్ కమిటీ అధ్యక్షుడు కాశవేని నాగరాజు కోర్ కమిటీ ప్రధాన కార్యదర్శి మధుకర్,కొండ ప్రశాంత్ కోర్ కమిటీ ఉపాధ్యక్షుడు దాసరి లక్ష్మణ్ సలహాదారులుగా గౌరీకర్ రాజు పులి శ్రీనివాస్ పత్రి రమేష్ ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర జిల్లా సంఘ బాధ్యతలు తెలిపారు ఈ మేరకు నూతనంగా ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సగ్గం వంశీ,,ఉపాధ్యక్షులు పెద్ది నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఇసారపు నవీన్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రవీణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణస్వామి, కుటుంబ భరోసా ఇంచార్జ్ గంగాధర్,శ్రీకాంత్, సాయిరాజ్, సల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధిపై సమీక్ష సభ

-- పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

అధికారుల ఆదేశం

**నేరడిగొండ, జూలై 31 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పలు ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ శాఖల పరిధిలోని అభివృద్ధి పనులు, గ్రామ పంచాయతీల్లో పరిపాలనా పురోగతిపై అధికారులు కూలంకషంగా చర్చించారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి సమీక్షా సమావేశంలో భాగంగా ఆయా శాఖల పనితీరును పరిశీలించిన అధికారులు, ప్రస్తుతం నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందుబాటులోకి వచ్చేలా చూడాలని, నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామీణ సమస్యలపై ప్రత్యేక దృష్టి గ్రామ పంచాయతీల వారీగా పారిశుద్ధ్య నిర్వహణ, సురక్షిత తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు, సంక్షేమ పథకాల లబ్ధి



తదితర కీలక అంశాలపై వివరాలు సేకరించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి రవీందర్, ఎంపీడీవో జీవన్ రెడ్డి, ఎంపీఓ శ్యాంసుందర్ రెడ్డి, ఏపీఓ వసంత్, పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్, పశువైద్య శాఖ అధికారి రాథోడ్ జీవన్, హెల్త్ సూపర్వైజర్ సంతోష్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## వరద కాలువలో చిక్కుకున్న వ్యక్తిని సాహసోపేతంగా రక్షించిన పోలీసులు

ఎస్సై పీర్ సింగ్, పోలీసు సి బ్బంది అప్రమత్తతతో సుర క్షితంగా బయటపడిన గ్రామ పంచాయతీ కార్మికుడు

సాహసోపేతంగా ప్రాణాలు కాపాడిన పోలీసు బృందాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో భీంపూర్ మండలం గుంజాల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు రొడ్డ రాజు గ్రామ పొలిమేరలోని వరద కాలువ సమీపానికి బహిర్భూమికి వెళ్లగా, అకస్మాత్తుగా వరద ఉధృతి పెరగడంతో కాలువలో కొట్టుకుపోయాడు. అదృష్టవశాత్తూ కాలువ మధ్యలో ఉన్న ఒక చెట్టును ప ట్టుకుని సహాయం కోసం ఎదురుచూస్తూ అక్కడే చిక్కు కుపోయాడు. ఎంతసేపటికీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అతని కోసంగా లింపు చేపట్టారు. ఆచూకీ లభించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్సై పీర్ సింగ్, వరద సహాయ పరికరాలతో, పోలీసు సిబ్బంది తో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని వరద కాలువ పరిసరాల్లో గాలింపు చేపట్టారు. కాలువ మధ్యలో చెట్టును పట్టుకుని ప్రాణాలతో ఉన్న రొడ్డ రాజును గుర్తించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా తాడు సహాయంతో సా హసోపేతంగా రక్షించి సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సమయ స్ఫూర్తితో స్పందించి సాహ సోపేతంగా ప్రాణాలను కాపాడిన ఎస్సై పీర్ సింగ్‌తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అభినందించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు అభినంద నీయమని పేర్కొన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. వరద నీరు ప్రవహిస్తు న్న కాలువలు, వాగులు, వంకలు, కల్వర్టులు, బ్రిడ్జిలను దాటేందుకు ప్రయత్నించవద్దని, అత్యవసర పరిస్థితు ల్లో మాత్రమే బయటకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఏదై నా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే డయల్100, సమీప పోలీసు స్టేషన్ లేదా అత్యవసర సేవలకు సమా చారం అందించాలని కోరా రు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఆటోల ఆలోచనను విరమించుకోవాలి

ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా టియుసిఐ

ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె.దళిత్, జగన్ సింగ్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** ఆర్టీసీ ఆటోలను కూడా ప్రవేశపెట్టాలని చేసే ఆలోచన ను విరమించుకోవాలనిటియుసి ఐ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.ధళిత్, జగన్ సింగ్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కొమరం భీమ్ భవన్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ చార్జింగ్ ఆటోలతో బస్టాండ్‌లో ఆటోలు ఏర్పాటు చేయాలనే ఆలోచనను మానుకోవాలని అన్నారు. ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయక ఆటో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తు న్నారని, ఇప్పుడు ఈ కొత్త పథకంతో ఇంకా ఆటో కార్మికులు ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని, రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆలోచనలు మానుకొని ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముందు అమలు చేయాలని, సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు ఇస్తామన్న హామీ ఇప్పటిదాకా అమల్లోకి రాలేదని అన్నారు. ఆటో




కార్మికులకు ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటిదాకా అమలు చేయలేదని, మహాలక్ష్మి పథకం కింద ఆటో కార్మికులు నష్టపోతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటామని చెప్పి ఇప్పటిదాకా ఆదుకో లేదని అన్నారు. ఈ హామీలు అన్ని గాలికి వదిలిపెట్టి వేరే మరో ఒక పథకాన్ని తెచ్చి ఆటో కార్మికులను ఇబ్బందులు పెట్టే ఆలోచనలు తక్షణమే మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆలో చన విర కపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం పై ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అల్వాల సంతోష్, వాగ్మారే పునేష్, నరేష్, రజనీకాంత్, దినేష్, నాందేవ్, అరుణ్, ఆనంద్, అర్షత్ ఖాన్, అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ను హెచ్ ఐవీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31,( ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాను హెచ్ ఐ వీ రహితంగా తీర్చిదిద్దడమే మన అందరి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేర కు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ ఐవీ ని యంత్రణ కార్యక్రమాలపై స మీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యా ప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో బాధితు లకు, అనుమానితులకు హె చ్ ఐవీ, సిఫిలిస్, హెప టైటి స్-బి పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని వైద్యాధి కారులను ఆదేశించారు. అను మానితులను సమగ్ర తని ఖీ, కౌన్సెలింగ్ కేంద్రాలకు పంపించాలని, బాధితులకు క్రమం తప్పకుండా ఉచిత ఏ ఆర్‌టీ మందులు అందిం చాలని, గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ టెస్టింగ్ సేవలను వి స్తరించాలని తెలిపారు. అం తర్జాతీయ లక్ష్యమైన '95- 95-95' సాధనకు శ్రమించాలని, హెచ్ ఐవీ/ఎయిడ్స్ చ ట్టం--2017 ప్రకారం బాధి



తుల సమాచార గోప్యతను కఠినంగా కాపాడాలని సూచించారు.అంతకుముందు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నా గరాజు పవర్ పాయింట్ ప్ర జెంటేషన్ ద్వారా కార్యక్రమాల పురోగతిని, గర్భిణులు, నవజాత శిశువులలో వైరస్ సంక్రమణను అడ్డుకోవడంలో ఏఆర్‌టీ మందుల ప్రా ముఖ్యతను వివరిం చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పి.సాధన, అ దనపు డీ ఎం హెచ్ ఓ డా. ఈశ్వర్ రాజ్, ఏ ఆర్ టీ వై ద్యురాలు డా.పద్మిని ప్రియ దర్శిని, డీ ఏ పీ సీ యూ, ఐ సీటీసీ డీ ఎస్ ఆర్‌సీ, ఏఆ ర్‌టీ, టీఐ, ఎల్ డబ్ల్యూఎస్, సీఎస్సీ, మాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వమే మధ్యాహ్న భోజనంకు గుడ్లు సరఫరా చేయాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్

### నల్లగుడ్డలు ధరించి డిఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31(ప్రజా జ్యోతి)** పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనంకు కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా చేయాలని ఏ ఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీ యుసి అనుబంధం తెలంగాణ మధ్యాహ్న భో జన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు సత్యమ్మ, కళ్ళేపెల్లి గంగయ్య, ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిఈఓ కార్యాలయం ముందు ప్రభుత్వలకు చెప్పి చెప్పి అలిసి పోయామని మూతులకు నల్ల గుడ్డలు కట్టుకొని గుడ్ల రేట్లుతగ్గించాలని, లేకపోతే ప్రభుత్వ మె గుడ్లను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ పాల్గొని మీడియా తో మాట్లాడుతూ గుడ్ల రేట్లు పెరగడంతో కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు చూసి చూడనట్టు వ్యవహారించడం సరియైన పద్ధతి కాదని, ప్రభుత్వం పై మండిపడుతూనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గుడ్లు సరఫరా చేయాలని,లేకుంటే గుడ్ల రేట్లు పెంచి కార్మికులకు గుడ్ల రేట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే కాకుండా వంట గ్యాస్ కూడా ప్రభుత్వాలే సరఫరా చేయాలని అన్నారు. లేని పక్షంలో ఆగస్టు 2 న హై దరాబాద్ కేంద్రంగా జరిగే యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలలో మిల్టెంట్ పోరాటాల కార్యచరణ రూపొందించుకొని రానున్న రోజులలో ప్రభుత్వాలు అవలంబి స్తున్న తీరును ఎండగట్టడం కోసం పెద్ద ఎత్తున కార్యక్ర మాలు చేపట్టనున్నామని అన్నారు. అనంతరం డి.ఈ. ఓ ఆఫీస్ అడ్మిని స్ట్రేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ గౌడ్‌కి వినతిపత్రన్ని కార్మికులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు హైమద్ ఖాన్, శ్రీదేవి, నాగమణి, లక్ష్మి, మాయ, పుష్ప, గంగామని, నసీమాబేగం, నాగమణి రాంబాయి, తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం జి ఎస్ వై రోడ్ల విస్తరణపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ని కలసిన ఎం పీ జీ నగేష్





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగేష్ శుక్రవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చవాన్‌ని కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకాన్ని షెడ్యూల్డ్ గ్రామం కాకున్నా 100 శాతం గిరిజనులు ఉండి 250 జనాభా కలిగిన గ్రా మాలకు పి ఎంజి ఎస్ వై పథకాన్ని వర్తింప చేయాలని విన్నవించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించా రని, తనతో రాష్ట్రానికి చెందిన సహచర పార్లమెంట్ స భ్యులు, డీ.కే అరుణ, ఈటె ల రాజేందర్, రఘునందన్ రావ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఒక టీమ్‌గా మంత్రిని కలవడం జరిగిందనీ ఎంపీ జీ.నగేష్ తెలిపారు.

# జిల్లా జైలును సందర్శించిన జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్

### జైలు భద్రత, ఖైదీల సంక్షేమం, పెరోల్ అంశాలపై సమగ్ర సమీక్ష

### ఖైదీలు సత్ప్రవర్తనతో మెదగాలని సూచన






**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** సెక్యూరిటీ రివ్యూ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబా ద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ జిల్లా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జైలు సిబ్బంది జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించి ఆహ్వానించారు. అ నంతరం జైలు ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ పి. గోపిరెడ్డి పూల మొక్కను అందజేసి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు.అనంతరం జిల్లా ఎస్పీ జైలు ఆవరణను పూర్తిగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఖైదీల బ్యారక్‌లు (గదులు), జైలు ఆసుపత్రి, వంటశాల, పరిపాలనా విభాగాలు, ఇతర గదులను తనిఖీ చేశారు. జైలు ప్రహరీ గోడ, భద్రతా గోడలు, ప్రధాన ప్రవే శ ద్వారం, వాచ్ టవర్లు, భ ద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి, భద్రతా ప్రమాణాలు ఎల్లప్పుడూ పటిష్టం గా ఉండేలా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వ్య వహరించాలని సూచించారు. ఖైదీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు నాణ్యతతో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదనంతరం జిల్లా ఎస్పీ జైలు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జైలు భద్రతా ఏర్పాట్లు, ఖైదీల నిర్వహణ, సంక్షేమ చర్యలు, జైలు పరిపాలన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. జైలులో ఉ న్న ఖైదీల వివరాలు, వారికి అందిస్తున్న భోజనం, వైద్య సేవలు, రోజువారీ విధులు, పునరావాస కార్యక్రమాలు, ఇతర సౌకర్యాలపై అధికా రులను అడిగి తెలుసుకు న్నారు. అదేవిధంగా పెరోల్ మంజూరు ప్రక్రియ, అర్హులై న ఖైదీల దరఖాస్తుల పరిశీ లన, నిబంధనల అమలు, పెరోల్‌పై విడుదలయ్యే ఖైదీల పర్యవేక్షణ అంశాలపై అ ధికారులతో సమగ్రంగా చర్చించి, నిబంధనలకు అను గుణంగా అర్హులైన ఖైదీల దరఖాస్తులను సకాలంలో పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జైలు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధి కారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఖైదీల సంస్కరణ,పు నరావాస కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా సత్ప్రవర్తన క లిగిన ఖైదీల విషయంలో ప్ర త్యేక దృష్టి సారించి, వారు సమాజంలో తిరిగి బాధ్యతా యుతమైన పౌరులుగా స్థిర పడేందుకు అవసరమైన చ ర్యలు చేపట్టాలని తెలిపా రు.ఈ కార్యక్రమంలో డీ ఎ స్పీలు ఎల్. జీవన్ రెడ్డి, వెం కట నరసయ్య, జైలు ఇన్ చార్జ్ సూపరింటెండెంట్ పి. గోపిరెడ్డి, జైలర్ ఎన్. చంద్ర శేఖర్, సీఐ కె. నాగరాజు, ఆర్ఐ డి. వెంకటి, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తలమడుగు మండలబిఎల్ ఎ-2లతో ప్రత్యేకసమావేశం

### ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై కాంగ్రె స్ శ్రేణులకు మాజీ ఎంపీ సోయం బాపూ రావు దిశా నిర్దేశం





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో ఆయా గ్రా మా పంచాయతీల కాంగ్రెస్ పార్టీ బిఎల్ ఎ-2లతో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అ ధ్యక్షులు సోయం బాపూరా వు ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాబోయే రోజుల్లో ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని, పదవుల్లో సమూ చిత న్యాయం చేస్తామని హా మీ ఇచ్చారు. ఎస్ ఐ ఆర్ ప్ర క్రియకు సంబంధించి బిఎల్ ఎ – 2లు చేపట్టాల్సిన కార్యా చరణ, ఓటర్ల జాబితా పరిశీలన, అర్హులైన ఓటర్ల వివరాల నమోదు, తప్పులు ఉంటే సవరణలు చేయించడం తదితర అంశాలపై నాయ కులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పి టిసి గోకగణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ ఇంచార్జి అధికారిగా సందీప్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా ఇంచార్జి అధికారి (డిహెచ్ ఎస్ గా గుడిమళ్ల సందీప్ కుమార్‌ని నియమిస్తూ ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా ఐఏఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సందీప్ కుమార్ శుక్రవారం జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం సందీప్ కుమార్ గిరిజన సహకార సంస్థ (జీసీసీ) డివిజ నల్ మేనేజర్ గా, ఐటీడీఏ ఉట్నూర్‌లో ఉద్యాన అధి కారిగా బాధ్యతలు నిర్వర్తి స్తున్నారు.

**కలెక్టర్ ని కలిసిన ఇంచార్జి డిహెచ్ ఎస్ ఓ సందీప్ కు మార్**

జిల్లా ఇంచార్జి ఉద్యాన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు ప్ర త్యేక చర్యలు తీసుకోవాల ని, ఎల్-నినో నేపథ్యంలో ఉద్యాన పంటల వైపు పంటల మార్పిడి చేయించటానికి రైతులకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలని ఏర్పాటు చేయాలని సూచించారు. సందీప్ కుమార్ వెంట ఉద్యాన అధికారులు క్రాంతి కుమార్, అలేఖ్య పాల్గొన్నారు.



**శుభాకాంక్షలు తెలిపిన ఉద్యాన సిబ్బంది, ఎన్ జి ప్రతినిధులు**

జిల్లా ఇంచార్జి ఉద్యాన అధి కారిగా బాధ్యతలు స్వీకరిం చిన సందీప్ కుమార్‌ను ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది శేఖర్, గణేష్, సతీష్, మహేందర్, భూమయ్య, వెంకటేష్, మధుసూదన్, ఆయిల్ పామ్, ఏరియామేనే జర్ రమేష్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు దత్త హరి, కె.సాయి కుమార్, ఎం.సాయికు మార్, పొచ్చన్న, పురుషోత్తం అలాగే ఎన్ జి ఓ ప్రతినిధులు సత్య నారాయణ, ప్రవీణ్ కుమార్, న్యాను తదితరులు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# గిరి గ్రామాల సమగ్ర అభివృ ద్ధికి అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలి

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు**

**ఆదిలాబాద్ బ్యూరో,జూలై 31 (ప్రజా జ్యోతి)** గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రతి అర్హత గలకు టుంబానికి సమర్థవంతంగా చేరవేయాలంటే అన్ని శాఖలు పరస్పర సమన్వయం తో పనిచేయాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐ టిడిఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు, అధికారులను ఆదేశించారు. శుక్రవా రం ఐటిడిఏ క్యాంపు కార్యా లయం నుండి సంబంధిత శాఖల అధికారులతో నిర్వ హించిన జూమ్ సమీక్ష స మా వేశంలో ఆయన పాల్గొ ని పలు కీలక అంశాలపై ది శానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మా ట్లాడుతూ, గవర్నెన్స్ వర్టిక ల్స్‌ను నాలుగు జిల్లాల్లో స మర్థవంతంగా అమలు చే యడానికి అవసరమైన సిస్ట మ్ డెవలప్ మెంట్, సంస్థా గత వ్యవస్థ ను బలోపేతం చేయాలని సూచించారు. ప్ర భుత్వం ప్రతిష్ఠాత్మకంగా అ మలు చేస్తున్న ఆదికర్మ యో గి అభ్యాస్ కార్యక్రమం పై ప్రతి గిరి గ్రామంలో విస్తృత అవగాహన కల్పించాలని, గ్రామస్థాయి నుంచి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి గ్రామంలో కమ్యూనిటీ మొ బిలైజేషన్‌కు ప్రాధాన్యతని స్తూ, పేసా కో ఆర్డి నేటర్లు, ఎం పీడీవోలు, గ్రామస్థాయి సిబ్బంది సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ పథకాల అమలు ను వేగవంతం చేయాలని సూచించారు. గిరిజన గ్రా మాల అభివృద్ధి కోసం రూ పొందించిన కార్యాచరణను గ్రామాల అవసరాలకు అను గుణంగా అమలు చేసి, ప్ర భుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు ప్ర తిగిరిజన కుటుంబానికి చే కూరేలా కృషి చేయాలని అన్నారు. సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ద్వారా అమల వుతున్న అన్ని పథకాలు ప్ర జలకు పారదర్శకంగా, సమ యానికి అందేలా అన్ని శాఖ లు బాధ్యతాయుతంగా వ్య వహరించాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా సే వల నాణ్యత మెరుగుపడి ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు అందుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా గిరిక్ష యాప్ ద్వారా చేపడు తున్న కార్యక్రమాలపై ప్రత్యే క దృష్టి సారించాలని, సమ న్వయం, బ్రాండింగ్, డిజిట ల్ మానిట రింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని



సూ చించారు. గిరివికాస్ డిజిటల్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి గ్రామాల వారీ గా పథకాల పురోగతి ని నిరంతరం పర్యవేక్షించా లని అధికారులకు ఆదేశిం చారు. అన్ని శాఖలు వారా నికి ఒక సారి సమన్వయ స మీక్ష సమావేశాలు నిర్వహిం చి, ప్రతి శాఖ చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని స మీక్షిస్తూ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని తెలి పారు. ముఖ్యంగా విద్య, వై ద్యం, పోషకాహారం (హెల్త్ న్యూట్రిషన్), సంక్షేమం, జీవ నోపాధి, మౌలిక వసతులు వంటి రంగాల్లో స్పష్టమైన ల క్ష్యాలతో ముందుకు సాగా లని సూచించారు.ప్రతి శాఖ కార్యాచరణకు ముందస్తు ప్ర ణాళిక రూపొందించి, నిర్దేశి త గడువులో పనులను పూ ర్తి చేయాలని, ప్రభుత్వం ని ర్దేశించిన లక్ష్యాలను సాధిం చేలా అధికారులు కట్టు ది ట్టంగా పనిచేయాలని, ప్రాజె క్టు అధికారి స్పష్టం చేశారు.గిరిజన ప్రాంతాల సమగ్ర అ భివృద్ధే లక్ష్యంగా అన్ని శాఖలు సమిష్టి బాధ్యతతో పనిచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గిరి గ్రామా నికి సమర్థవంతంగా చేర్చా లని, ప్రజలకు మెరుగైన సే వలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రాజెక్టు అధికారి మంద మకరందు అన్నారు.

## పి ఎం జి ఎస్ వై రోడ్ల విస్తర ణపై కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని కలిసిన ఎం పీ జీ నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబా ద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ శుక్రవారం కేంద్ర గ్రామీణాభి వృద్ధి శాఖా మం త్రి శివరాజ్ సింగ్ చవాన్‌ని కలిశారు. ఈ సం దర్భంగా ప్రధాన మంత్రి గ్రా మ సడక్ యోజన పథకాన్ని షెడ్యూల్ గ్రామం కాకున్నా 100 శాతం గిరిజనులు ఉం డి 250 జనాభా కలిగిన గ్రా మాలకు పి ఎం జి ఎస్ వై ప థకాన్ని వర్తింప చేయాలని విన్నవించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించా రని, తనతో రాష్ట్రానికి చెం దిన సహచర పార్లమెంట్ స భ్యులు డీ.కే అరుణ, ఈటె ల రాజేందర్, రఘునందన్ రావ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలసి ఒక టీమ్‌గా మంత్రిని కలవడం జరిగిందనీ ఎంపీ జీ.నగేష్ తెలిపారు.

## అర్ధరాత్రి దొంగల హల్‌చల్.... నాలుగు ఇళ్లలో చోరీ

**--భయాందోళనలో గ్రామస్తులు**



**నేరడిగొండ జూలై 31 (ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలో వరుసగా నాలుగు ఇండ్లలో ఒకేరోజు చోరీ జరగడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు, గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు గ్రామంలోని నాలుగు ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడ్డారు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, అర్ధరాత్రి సమయంలో దుండగులు నాలుగు ఇళ్లకు వేసి ఉన్న తాళాలు పగలగొట్టి చొరబడి నగదు, విలువైన వస్తువుల కోసం గాలించారు. వాటిలో ఒక ఇంటిలో రూ.2,000 నగదును అపహరించినట్లు బాధితులు తెలిపారు. మిగిలిన ఇళ్లలో వస్తువులను చిందరవందరగా పడేసి విలువైన వస్తువులు దొరకకపోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఉదయం నిద్రలేచి ఇళ్లలో వస్తువులు చెల్లాచెదురుగా ఉండటాన్ని గమనించిన బాధితులు వెంటనే స్థానికులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఘటనాస్థలికి చేరుకుని క్లూస్ టీమ్ ,ఫింగర్ ప్రింట్, డాగ్ స్క్వాడ్ బృందాలను రప్పించి చోరీకి పాల్పడిన ఇండ్లలో తనిఖీలను నిర్వహించి ఆధారాలు సేకరించి దుండగులను గుర్తించేందుకు సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం.గ్రామంలో వరుసగా ఒకే రోజు నాలుగు ఇండ్లలో జరిగిన ఈ చోరీలతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసు గస్తీని పెంచాలని, దుండగులను త్వరగా పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## గిరి డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం



**ఆదిలాబాద్ టౌన్, జూలై 31, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ లోని గిరిజన డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ ,ఆరోగ్యఅవ గాహన, వాతావరణ మా ర్పులపై సాధారణ వైద్య శి బిరం నిర్వహించారని కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక యూపీహెచ్ సి వై ద్యాధికారి డాక్టర్ షిరిన్ , ఏ ఎన్ ఎం శ్వేత, ఆశా హారిక, కళాశాల నర్సింగ్ ఆఫీసర్స్ సంకీర్త్, ఉమాతాయి పాల్గొ ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, కళాశాలలోని వంటగది పరిశీలించి ,సీజనల్ వ్యాధులు రాకుండా డ్రైడే నిర్వహించినారు. ఉచితంగా మందులు సరఫరా చేశా రు. విద్యార్థులుపెద్ద సంఖ్య లో పాల్గొని వైద్య సిబ్బంది సూచనలు పొందారు.

## భారీ వర్షాలకు తెగిపోయిన కుంటాల (బి) రోడ్డు: రాత్రి వేళల్లో పొంచి ఉన్న మృత్యుఘంటికలు!

--హెచ్చరిక బోర్డులు లేక రాత్రి ప్రయాణాల్లో తీవ్ర భయాందోళన

--తక్షణమే మరమ్మతులు చేపట్టాలని స్థానికుల డిమాండ్



**నేరడిగొండ, జూలై 31 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుంటాల (బి) ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతింది. వరద నీటి ఉధృతికి రోడ్డు పక్క భాగం కొట్టుకుపోవడంతో పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. పైప్ కల్వర్టు సమీపంలో మట్టి కొట్టుకుపోవడంతో రహదారి సగానికి పైగా కుంచించుకుపోయి, ప్రమాదకరంగా మారింది. రోడ్డు తెగిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, బాటసారులు ప్రాణాలు గుప్పిట్లో పట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో వెళ్లే వాహనదారులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకర ప్రదేశంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు గానీ, రేడియం సూచికలు గానీ ఏర్పాటు చేయకపోవడంతో చీకటిలో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి స్థానిక రైతులకు, గ్రామీణులకు అత్యంత కీలకమైన రవాణా మార్గం. అధికారులు ఇప్పటికైనా తక్షణమే స్పందించి, తాత్కాలికంగా రక్షణ చర్యలు (రేడియం సూచికలు, బారికేడ్లు) చేపట్టాలని, అలాగే త్వరితగతిన రోడ్డుకు శాశ్వత మరమ్మతులు జరిపించాలని వాహనదారులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజల్లో పోలీసులపై గౌరవం పెరిగేలా విధులు నిర్వహించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

తాంసి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొన సాగించాలి

సైబర్ నేరాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశం



**తాంషి, జూలై 31, (ప్రజా జ్యోతి)** ప్రజల్లో పోలీసులపై గౌరవం పెరిగేలా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.ఆదిలాబాద్ జిల్లా తాంసి పోలీస్ స్టే షన్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, మాల్ఖానా, స్టేషన్ పరిసరాలు, విధుల నిర్వాహణ తీరును పరిశీలిం చి అధికారులకు పలు సూ చనలు చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ ప్రజల్లో పోలీసులపై గౌరవం, విశ్వాసం పెరిగే విధంగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు నిజాయితీతో, నిస్వార్థంగా సేవలందిస్తూ వారి సమస్య లను సత్వరమే పరిష్కరిం చేందుకు కృషి చేయాలన్నా రు. మండల పరిధిలో గంజాయి, గ్యాంబ్లింగ్, అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలు ఎట్టి పరిస్థితు ల్లోనూ జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజల్లో చట్టాలపై, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, నేర కార్యకలాపాలపై సమాచారం సేకరిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల నిర్వహణలో ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది పరిశుభ్రమైన యూ నిఫామ్ ధరించి క్రమశిక్షణ తో వ్యవహరించాలని, పో లీస్ స్టేషన్‌లోని అన్ని రికా ర్డులను ఎప్పటికప్పుడున వీకరిస్తూ నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ తని ఖీలో ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా, తాంసి ఎ స్ఐ ఎస్. జీవన్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పారిశుద్ధ్య, విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు







**సారంగాపూర్, జులై 31,ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ఊరగుట్ట ప్రాంతంలో మురికి కాలువల్లో నిల్వ ఉన్న నీటిపై వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమం చేపట్టారు. అదే సమయంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సర్పంచ్ కూనేరు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రెండు పెద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అయిరా కృష్ణారెడ్డి పంచాయతీ కార్యదర్శి చైతన్య, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరిస్తున్న సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ పంచాయతీ సిబ్బందిని స్థానిక గ్రామ ప్రజలు అభినందించారు.

## బలవంతపు వసూళ్లకు పా ల్పడిన నిందితుడు అరెస్ట్, రిమాండ్

పోలీస్ పేరుతో డబ్బులు వసూలు

ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కేసు

ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ కె. న రేష్ కుమార్



**ఇచ్చోడ, జూలై 31, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో పో లీసుల పేరుతో డబ్బులు వ సూలు చేసి, బలవంతపు వ సూళ్లకు పాల్పడిన నింది తుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇచ్చోడ ఎస్హెచ్ఓ కె. నరేష్ కుమార్ తెలిపారు. రంజాన్ పురా కాలనీ, ఇచ్చోడకు చెందిన షేక్ రేహాన్, అతని స్నేహితులపై గతంలో నమోదైన ఒక పెట్టి కేసు న్యాయస్థానంలో జరి మానా చెల్లించడంతో ముగిసింది.అయితే అనంతరం ఇచ్చోడకు చెందిన నిందితుడు షేక్ ఆరిఫ్ తానే పోలీసు లతో మాట్లాడి కేసును సెటి ల్ చేశానని నమ్మించి, ఒక్కొ క్కరి నుంచి రూ. 1,000 చొ ప్పున మొత్తం రూ. 5,000 బలవంతంగా వసూలు చే శాడు. ఈ విషయాన్ని ఎవ రికైనా చెబితే చంపేస్తానని బెదిరించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చే పట్టారు. దర్యాప్తులో నింది తుడు షేక్ ఆరిఫ్ నేరానికి పాల్పడినట్లు నిర్ధారణ కా వడంతో అతడిని అరెస్ట్ చే సి, న్యాయస్థానం ముందు హాజరుపరచగా 15 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ హెచ్ఓ కె. నరేష్ కుమార్ తెలిపారు.ప్రజలు పోలీసుల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా వ సూలు చేయడానికి ప్రయ త్నించినా నమ్మకుండా వెం టనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ హెచ్ఓ కె. నరేష్ కు మార్ సూచించారు.

# ఇంజన్ నంబర్, ఛాసిస్ నంబర్లతో ట్యాంపరింగ్ చేస్తే కఠి నచర్యలు

**ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీ వన్ రెడ్డి**

**ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీ స్ స్టేషన్‌లో 75 మంది ద్విచ క్ర వాహన మెకానిక్స్‌కు అవ గాహన కార్యక్రమం**

**ఇంజన్, ఛాసిస్ నంబర్లను మార్చడం చట్టరీత్యా నేరం**

**నిబంధనలు ఉల్లంఘిస్తే క్రి మినల్ కేసులు నమోదు**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** ఇంజన్ నంబర్, చాసిస్ నం బర్ లతో ట్యాంపరింగ్ చేస్తే కఠి న చర్యలు తీసుకుంటా మని ఆదిలాబాద్ డిఎస్పీ ఎ ల్.జీవన్ రెడ్డి హెచ్చరించా రు. ఆదిలాబాద్ పట్టణం లో ని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం పట్టణంలోని వా హన మెకానిక్ లకు నిర్వ హించిన అవగాహన కార్యక్ర మంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి మాట్లాడు తూ వాహనాల ఇంజన్ నం బర్, ఛాసిస్ నంబర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చరాద ని, అలాంటి చర్యలు చట్ట రీత్యా నేరమని స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో సు మారు 75 మంది ద్విచక్ర వాహన మెకానిక్స్ పాల్గొ న్నారు.వాహనం కొనుగోలు చేసిన సమయంలో ఉన్న ఇంజన్ నంబర్, ఛాసిస్ నం బర్లు జీవితాంతం అదే వా హనానికి సంబంధించిన విగా ఉండాలని, ఒక వాహ నానికి చెందిన ఇంజన్‌ను మరో వాహనానికి అమర్చడం, ఒక వాహనం ఛాసిస్ నంబర్‌కు మరో వాహనం ఇంజన్‌ను జతచేయడం, నంబర్లను తొలగించడం, మార్చడం లేదా ట్యాంపరింగ్ చేయడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగ ణించబడతాయని తెలిపా రు.ఇలాంటి అక్రమాలకు పా ల్పడిన వారిపై చీటింగ్‌తో పాటు ఇతర సంబంధిత చట్టాల కింద క్రిమినల్ కేసు లు నమోదు చేసి కఠిన చ ర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. ఇప్పటికే ఆది లాబాద్ పట్టణంలో




ఇంజన్, ఛాసిస్ నంబర్ల ట్యాంపరిం గ్‌కు సంబంధించి రెండు కేసులు నమోదు చేసి సంబం ధిత మెకానిక్స్‌ను అరెస్ట్ చే సినట్లు తెలిపారు. వాహనాల ఇంజన్ లేదా ఛాసిస్ మా ర్చాల్సిన అత్యవసర పరిస్థి తులు ఏర్పడితే, సంబంధిత రవాణా శాఖ (ఆర్టీఓ) అధి కారుల అనుమతితో, అధి కారిక షోరూమ్ లేదా గుర్తిం పు పొందిన సంస్థల ద్వారానే నిబంధనల ప్రకారం మా ర్పులు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇంజన్ లేదా ఛాసి స్ మార్పులు చేయడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.వాహన యజమానులు, మె కానిక్స్ చట్టాలను పాటిస్తూ వాహనాల అసలు గుర్తింపు వివరాలను యథాతథంగా ఉంచాలని, అనుమానాస్ప దంగా ఇంజన్ లేదా ఛాసిస్ నంబర్లు మార్చాలని ఎవరై నా కోరితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచా రం అందించాలని డీఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్‌టౌన్ సీఐ బి. సునీల్ కుమార్, ఎస్సైలు నాగనాథ్, అశోక్, పోలీసు సిబ్బంది, ద్విచక్ర వాహన మెకానిక్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పనివాడే దొంగతనానికి సూత్రధారి






**-బోథ్ సిఐ డి గురుస్వామి**

**బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన చోరీ కేసును వేగంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు బోథ్ సీఐ డి గురుస్వామి తెలిపారు.**

ఈ నెల 29న బోథ్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 186/2026, సెక్షన్ 331(4), 305 దీఛీూ కింద కేసు నమోదైంది. కేసు వివరాల ప్రకారం, సోనాల మండలం సూర్యనగర్ (సఖేరా) గ్రామానికి చెందిన ధరావత్ వినోద్ కుమార్ ఈ నెల 26న తన తల్లిని తీసుకురావడానికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఫరాస్‌గా గ్రామానికి వెళ్లారు. వెళ్లే ముందు తన ఇంట్లో ఉన్న వెండి, బంగారు ఆభరణాలు మరియు నగదును ట్రంకు పెట్టెలో భద్రపరచి ఇంటికి తాళం వేసి వెళ్లారు.ఈ విషయాన్ని ఇంటి పనివాడైన అర్జున్ ఆడే (ూ2) తనకు పరిచయం ఉన్న రథోడ్ గణేష్ (ూ1)కు తెలిపాడు. తమకు వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని భావించిన ఇద్దరూ కలిసి దొంగతనానికి పథకం రచించారు. అదే రోజు రాత్రి ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో రథోడ్ గణేష్ ఇనుప రాడ్‌తో ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి ట్రంకు పెట్టెలో ఉన్న 1.4 కేజీల వెండి ఆభరణాలు, 15 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు రూ.2,000 నగదును అపహరించగా, అర్జున్ ఆడే ఇంటి బయట కాపలా కాశాడు. అనంతరం దొంగిలించిన సొత్తును తమ మధ్య పంచుకున్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టిన బోథ్ పోలీసులు సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో నిందితులను గుర్తించారు. కేసు నమోదైన విషయం తెలుసుకుని చోరీ సొత్తుతో పరారయ్యేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి మొత్తం 1.4 కేజీల వెండి ఆభరణాలు, 15 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకు న్నారు.ప్రజలు ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో విలు వైన వస్తువుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినవెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని బోథ్ పోలీస్ స్టేషన్ సీఐ డి గురుస్వామి సూచించారు.దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ వి పురుషోత్తం, పోలీసు సిబ్బంది మదన్, హఫీజ్, రాహుల్, సంతోష్ లను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ వి పురుషోత్తం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నీటిపారుదల, పౌర సరాపరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కడం ప్రాజెక్ట్ సందర్శన

**జిల్లా డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్వెల్లడి**



**ఖానాపూర్ జూలై 31( ప్రజా జ్యోతి )** నిర్మల్ తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరా పరారల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి నిర్మల్ జిల్లా నేను నేడు పర్యటించ నున్నట్లు జిల్లా డిసిసి అధ్య క్షులు ఖానాపూర్ శాసనస భ్యులువెడ్మ బొజ్జు పటేల్ ఒక ప్రకటన తెలిపారు పర్యటనలో బాగంగా శనివారం నిర్మల్ జిల్లాలో హెలికాప్టర్ ద్వారా మంత్రి మధ్యాహ్నం 12:30 గంటలకు చేరుకుంటారని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీరు చేరి కడం ప్రాజెక్టు నిండు కొండల ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా మంత్రి అధికారులతో కలిసి కడెం ప్రాజెక్ట్ పరిశీలిస్తారన్నారు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయా లని బొజ్జు పటేల్ కోరారు

## జిల్లావ్యాప్తంగా నాకాబంది

**నేరాల నియంత్రణకు వాహ న తనిఖీలు**

**మహారాష్ట్ర సరిహద్దులు, పట్టణాల్లో ప్రత్యేక నిఘా**

**డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చ ర్యలు**

**అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రల తనిఖీలు**

**20 పోలీస్ స్టేషన్లో పరిధిలో నాకాబంది**

**ప్రత్యేకంగా 25 చెక్పోస్టుల ఏర్పాటు**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ రవాణాలను అరికట్టేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లావ్యా ప్తంగా నాకాబంది నిర్వహించారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, పట్టణాల్లో చెక్ పో స్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చే శారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ, నంబర్ ప్లేట్ లేకుండా, సరైన పత్రాలు లేకుండా వా హనాలు నడిపే వారిపై చ ర్యలు తీసుకున్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వ యంగా ఆదిలాబాద్ పట్ట ణంలోని పంజాబ్ చౌక్ వద్ద చెక్‌పోస్టును పరిశీలించారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అనుమానాస్పద వాహనా లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్ పెక్టర్ కె నాగరాజు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు డా. నరే ష్ జాదవ్ ఆధ్వర్యంలో కాం గ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అ ధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో బోథ్ మండలం కూచిర్యాల గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డా.నరేష్ జాదవ్, బోథ్ మార్కెట్ క మిటీ చైర్మన్ మల్లెపూల స త్యనారాయణ వారికి కాంగ్రె స్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వా నించారు. పార్టీలో చేరిన వారిలో జాదవ్ రోహిదాస్,ఆడే నరేష్, జాదవ్ అంబర్ సిం గ్, రాథోడ్ ఈశ్వర్, జాదవ్ సురేష్, రాథోడ్ నగేష్, పవా ర్ నాందేవ్, ఆడే గజేందర్, రాథోడ్ రామ్, చరణ్ బాబు లాల్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన ప్రతి కార్యక ర్తకు సముచిత గౌరవం, ప్రా ధాన్యత ఉంటుందని పేర్కొ న్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృ షి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ కొట్నాక్ తిరుపతి, జి ల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ప రమేశ్వర్, ఆత్మ కమిటీ చైర్మ న్ గీమ్మ సంతోష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బం డారి సతీష్, డీసీసీ జనరల్ సెక్రటరీ గౌలి సంజీవ్, ఆది లాబాద్ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న యాదవ్, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తొడసం దౌలత్ రావు, బోథ్ కౌన్సిలర్ గిరీష్, పన్నా ల షామెందర్, బండారి సతీ ష్, మొహమ్మద్ కౌసర్, ఇత రకాంగ్రెస్ నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందనపల్లి లో వైద్య శిబిరం



**జన్నారం,జూలై31(ప్రజాజ్యోతి)**మంచిర్యాల జిల్లా డిఎంహెచ్వో సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు జన్నారం మండలంలోని ఇందనపల్లి గ్రామంలోని నాయకపు గూడలో శుక్రవారం రోజున జన్నారం ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో రోగులకు అవసరమైన పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మలేరియా,డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, అనవసరంగా నీరు నిలువ ఉండే కుండలు,పగిలిన ప్లాస్టిక్ డబ్బాలను తొలగించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జి.లక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ల టేకుమట్ల పోచయ్య,కే.వసంత మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికను వేధించిన కేసులో నిందితునికి ఒకసంవత్సరం జైలు శిక్ష

### రూ 2, 500 జరిమానా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు

### 11 మంది సాక్షుల విచారణ నార్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు

### నేరం రుజువులో కృషి చేసి న సిబ్బందిని అభినందించి న జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 31, (ప్రజా జ్యోతి)** గత 2025 సంవత్సరం మే 14 వ తారీఖున బాధితురా లు తన చెల్లితో కలిసి పని నిమిత్తము నార్నూర్ కు రా గ గాంధీ చౌక్ లో భీంపూర్ గ్రామానికి చెందిన నిందితు డు రాథోడ్ లవకుమార్ (20 ం/శీ లింబరావ్, అను వ్యక్తి బాధితురాలిని వెంబడించి బెదిరించి నానా బూతులు తిట్టడం జరిగిందని, బాధి తురాలి ఫిర్యాదుతో నార్నూ ర్ పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్సై కే అఖిల్ క్రైమ్ నెంబ ర్ 50/25 తో అండర్ సెక్షన్ 75, 99, 206 (ఎ) బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి విచారణ చేపట్టి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా, కోర్టు డ్యూటీ అధికారి పి విష్ణు 11 మంది సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టగా పిపి ర హీం వాదనలు వినిపించి నేరం రుజువు చేయగా శుక్ర వారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు నిందితునికి ఒక సంవత్స రం జైలు శిక్షతో పాటు రూ 2500 జరిమానా విధిస్తూ తీర్పును వెలువడించారు అని కోర్టులైజర్ అధికారి ఎం గంగా సింగ్ తెలిపారు. కేసు నమోదు మొదలు చివరి వ రకు కృషి చేసిన పోలీసు సి బ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి నట్లు తెలి పారు.

# ఎస్ఆర్పీ సీహెచ్పీలో ఏజీఎం టి. రమణరావుకు పదవి విరమణ ఘన సన్మానం

### 56వ రక్షణ పక్షోత్సవాల సందర్భంగా విజేత కార్మికులకు అభినందనలు

### మిఠాయిల పంపిణీ




**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీసీహెచ్పీలో ఏజీఎం టి. రమణరావు పదవీ విరమణ సందర్భంగా అక్కడి అధికారులు, అన్ని షిఫ్టుల కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు కలిసి శుక్రవారం ఘనంగా సన్మానించి భావోద్వేగపూర్వకంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, టి. రమణరావు తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ, అంకితభావం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో సింగరేణి సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తూ, యాజమాన్యం--కార్మికుల మధ్య సమన్వయం నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘం నాయకుడు బాజీ సైదా మాట్లాడుతూ, టి. రమణరావు సేవలు శ్రీరాంపూర్ ఏరియాలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభా కాంక్షలు తెలిపారు. అదేవిధంగా 56వ రక్షణ పక్షోత్సవాలు--2025 సందర్భంగా నిర్వహించిన పోటీల్లో సేఫ్టీ విభాగంలో మూడో బహుమతి, ఫస్ట్ ఎయిడ్ విభాగంలో మొదటి బహుమతి సాధించిన ఎస్ఆర్పీసీహెచ్పీ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులను యాజమాన్యం ప్రత్యేకంగా ఇదే సందర్భంగా ఈ వేదికగా అభినందించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని అన్ని షిఫ్టుల కార్మికులకు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రలింగం, పిట్ కార్యదర్శి జిల్లాల రవి, ఇంజనీర్లు గట్టేపల్లి దామోదర్, సదయ్య, సహాయ పిట్ కార్యదర్శి సాయిరాజు, ఫోర్‌మెన్‌లు తిరుపతి రెడ్డి, వంశీ, సతీష్, ఐఎన్టీయూసీ పిట్ కార్యదర్శి లతీఫ్తో పాటు అన్ని షిఫ్టుల కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# వరద బాధితులకు అండగా యూత్ అధ్యక్షుడు సుమన్



**లక్షెట్టిపేట, జూలై 31(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలోని ఊత్కూర్ 9 వ వార్డ్ లో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి పలువురి ఇండ్లలోకి వరద నీరు చేరడంతో టీ ఆర్ ఎస్ యూత్ మాజీ అధ్యక్షులు మారిశెట్టి సుమన్ అండగా నిలిచారు. స్థానిక యూత్ సహకారంతో సహాయక చర్యలు చేపట్టారు. పోచమ్మ గుడి వద్ద నుంచి వరద ప్రవాహం అధికంగా రావడంతో కాలనీలోని కొందరి ఇండ్లలోకి నీరు చేరింది. కల్లె ప్రదీప్ ఇంట్లోకి భారీగా నీరు చేరడంతో రాత్రంతా బిక్కు బిక్కుమంటూ గడిపామని, అధికారులు, స్థానిక నాయకులు సమయానికి ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు జ్వరంతో బాధపడుతున్నారన్నారు. యువ నాయకుడు మారిశెట్టి సుమన్ తన స్వంత జేసీబీ ఏర్పాటు చేసి వరద ప్రవాహంతో ఇండ్లు దెబ్బతినకుండా స్థానిక యూత్ సహకారంతో రాత్రి 12 గంటల వరకు డ్రైనేజీ వ్యవస్థ లో చేరుకున్న పూడికను తొలగించారని, స్థానిక కౌన్సిలర్ మాత్రం మా సమస్య పట్ల స్పందించలేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీ వాసులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోకపోతే మాకు దిక్కెవరూ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 6 గంటలు కష్టపడి డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడం జరిగిందని తెలిపారు. దర్శనాల శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో వరద నీరు నిల్వ ఉండి ఎంతో ఇబ్బందిగా మారిందని తెలిపారు. కాగా, దర్శనాల శ్రీనివాస్ ఇంట్లోకి గతంలో వరద నీరు చేరగా జిల్లా కలెక్టర్ ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు సమాచారం. కానీ కొందరు అధికార పార్టీ నాయకులు అతనికి ఇందిరమ్మ ఇల్లు రాకుండా అడ్డుకున్నారని శ్రీనివాస్ ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ 9 వార్డ్ లో ఏటా వరద నీటితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వరద సహాయక చర్యల్లో యూత్ నాయకులు వంశీ, రమేష్, దేవేందర్, రాయలింగు, బన్నీ, జనార్దన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ, క్రమశిక్షణతో ఏజీఎం (ఈ ఎం) టి. రమణరావు విధులు నిర్వహించారు

### శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

### 37 ఏళ్ల విశిష్ట సేవలకు పదవి విరమణ ఘన వీడ్కోలు

### ఏరియా ఏజీఎం (ఈఎం) టి. రమణరావు దంపతులకు ఆత్మీయ సన్మానం





**మంచిర్యాల, జూలై 31 (ప్రజా జ్యోతి):** ప్రతి హోదాలోనూ నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో ఏజీఎం (ఈ ఎం) టి. రమణరావు విధులు నిర్వహించారని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్కొనియాడారు. సింగరేణి సంస్థలో సుమారు 37 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి శుక్రవారం పదవీ విరమణ పొందిన శ్రీరాంపూర్ ఏరియా ఇంజనీర్, ఏజీఎం (ఈ,ఎం) టి. రమణరావు, ఆయన సతీమణి శ్రీమతి కవిత దంపతులను శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. మణుగూరులో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన టి. రమణరావు వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి, ప్రస్తుతం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా ఇంజనీర్, ఏజీఎం (ఈ,ఎం)గా సేవలందించి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ దంపతులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించగా, అనంతరం వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, గుర్తింపు సంఘం ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు ఆత్మీయంగా అభినందించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రమణరావు మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలో తాను తక్కువ కాలం పనిచేసినా జీఎం మునిగంటి శ్రీనివాస్తో పాటు అన్ని విభాగాల అధికారుల నుంచి విశేష సహకారం లభించిందన్నారు. 37 ఏళ్ల ఉద్యోగ జీవితం ఎలా గడిచిపోయిందో తెలియకుండా ఎంతో సానుకూల వాతావరణంలో సేవలందించే అవకాశం దక్కిందని తెలిపారు. జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగ జీవిత ప్రారంభంలోనే మణుగూరులో రమణరావుతో కలిసి పనిచేసిన అనుబంధం తనకు ఉందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన గత ఏడాదిగా ఇంత పెద్ద ఏరియాలో ఒక్కరోజు కూడా పనితీరు విషయంలో ఆయనను ప్రశ్నించాల్సిన పరిస్థితి రాలేదని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం రమణరావు కుటుంబ సభ్యుల మధ్య ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం కృష్ణ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, సీఎంఓఏఐ జనరల్ సెక్రటరీ సిరికొండ మల్లయ్య, ఏజీఎం (ఫైనాన్స్) సుమలత, డీజీఎం (ఈఎం) సురేష్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, డీవైపీఎం క్రాంతి కుమార్, పిట్ కార్యదర్శి సందీప్, జీఎం కార్యాలయ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

## ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి



**జన్నారం,జూలై31(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని కవ్వాల్, కిష్టాపూర్ గ్రామాలలోని పలువురు రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా ఉద్యాన శాఖ అధికారిని కే సహజ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆయిల్ పామ్ సాగు చేస్తున్న కొత్త రైతులకు పంటలో వచ్చే మెలకువలు,సస్యరక్షణ, తోటల్లో సమగ్ర పంట యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వివిధ దశల్లో వచ్చే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను కూడా రైతులకు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల జిల్లా ఉద్యాన పంటలకు అందిస్తున్న వివిధ సబ్సిడీల వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మ్యాట్రిక్స్ ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ కవిత,రైతు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆగస్టు నెలలో 3 నెలల సన్నబియ్యం పంపిణీ

**ఆగస్టు 31 వరకు పంపిణీ.. రేషన్ బియ్యం అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు**

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ వి. రాములు**



**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని రేషన్ కార్డుదారులకు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్--2026 నెలలకు సంబంధించిన మూడు నెలల సన్నబియ్యాన్ని ఒకేసారి చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తెలిపారు. జిల్లాలో అక్కడక్కడా సర్వర్ సంబంధిత సాంకేతిక సమస్యలు తలెత్తినప్పటికీ ఈ-పాస్ ఇంజనీర్లు వాటిని వెంటనే పరిష్కరించి పంపిణీ ప్రక్రియను సజావుగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో సన్నబియ్యం నిల్వలు తగినంతగా ఉన్నందున ప్రతి అర్హులైన రేషన్ కార్డుదారునికి మూడు నెలల బియ్యం తప్పనిసరిగా అందజేస్తామని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం ఆగస్టు 31వ తేదీ వరకు కొనసాగుతుందని, రేషన్ కార్డుదారులు తొందరపడకుండా తమకు అనుకూలమైన సమయంలో సంబంధిత రేషన్ దుకాణానికి వెళ్లి బియ్యం తీసుకోవాలని సూచించారు. పంపిణీని మండల స్థాయిలో తహసీల్దార్లు, జిల్లా స్థాయిలో జిల్లా పౌర సరఫరాల అధికారి నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 2,57,251 రేషన్ కార్డులు ఉన్నాయని, అర్హులైన ప్రతి కార్డుదారునికి మూడు నెలల సన్నబియ్యం అందజేయనున్నట్లు తెలిపారు .ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని డీలర్లు లేదా కార్డుదారులు అక్రమంగా పక్కదారి మళ్లించి విక్రయిస్తే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఆర్డర్--2016లోని సెక్షన్ 17(డి) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ డీలర్ల లైసెన్స్ రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, రేషన్ కార్డుదారులు బియ్యాన్ని విక్రయించినా వారి రేషన్ కార్డు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో

**విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బందిపై దాడి చేసారని నిరసన**

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి**



**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):** సింగరేణి మెయిన్ హాస్పిటల్ సెంట్రల్ ఫార్మసీలో అత్యంత విచారకర సంఘటన చోటుచేసుకుంది. ఓ రోగి అత్యంత దురుసుగా, అసభ్యంగా ప్రవర్తిస్తూ ఫార్మసీలోని గ్లాస్‌ను ధ్వంసం చేయడంతో పాటు విధుల్లో ఉన్న ఫార్మాసిస్టులను దూషించి, బెదిరింపులకు పాల్పడినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ ఘటనతో విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో విధి నిర్వహణలో ఉన్న తమ వైద్య సిబ్బందిపై దాడి చేశారని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి సిబ్బంది డిమాండ్ చేశారు. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం విధి నిర్వహణలో ఉన్న వైద్య, ఫార్మసీ సిబ్బందిపై ఇటువంటి దాడులు, బెదిరింపులు ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కావన్నారు. ఘటనకు దారితీసిన పరిస్థితులను సమగ్రంగా విచారించి బాధ్యులపై యాజమాన్యం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆసుపత్రి సిబ్బందికి తగిన భద్రత కల్పించాలని కోరుతూ యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రంపై డాక్టర్ ఆనంద్ సుధాకర్, డాక్టర్ సతీష్, డాక్టర్ విజయ్ కుమార్, ఫార్మాసిస్టులు మాధవ నాయక్, శ్రీమతి నిర్మల, సీటీ స్కాన్ టెక్నీషియన్ కె.వి. ప్రకాష్, ల్యాబ్ టెక్నీషియన్లు వెంకటేశ్వర్లు, రాజేష్, సీనియర్ స్టాఫ్ నర్సులు కృష్ణవేణి, ఉమాదేవి, శ్వేత, వార్డ్ అసిస్టెంట్ శ్రవణ్ గౌడ్ తదితరులు సంతకాలు చేశారు. అధికారులు ఈ ఘటనపై వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# డిప్యూటీ సుపరిండెంట్ మహమ్మద్ అబ్దుల్ రహీమ్‌కు సిక్కా ఘన సన్మానం



**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):**సింగరేణి ఏరియా స్టోర్‌లో డిప్యూటీ డిప్యూటీ సుపరిండెంట్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మహమ్మద్ అబ్దుల్ రహీమ్ ను సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ (సిక్కా) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, అబ్దుల్ రహీమ్ తన ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వర్తించి సహోద్యోగుల అభిమానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ఉద్యోగం నుంచి పదవీ విరమణ అయినప్పటికీ ఆయన అందించిన సేవలు, అనుభవం సంస్థకు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన మహమ్మద్ అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ, తన సేవా కాలంలో సహకరించిన అధికారులు, ఉద్యోగులు, క్లరికల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అందించిన ఆత్మీయ సన్మానం జీవితాంతం మరువలేనిదిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిక్కా నాయకులు ముస్కే సమ్మయ్య, శ్రీధర్, జిల్లాల రవి, బద్రి బుచ్చయ్య, కుమారస్వామి, నాగేశ్వరరావు, సారంగపాణి, భాస్కర్, హన్మంతరావు, నిరంజన్, సురేష్, తిరుపతి తదితరులు, క్లరికల్ సిబ్బంది పాల్గొని రహీమ్ గారికి శాలువా, జ్ఞాపిక అందించి ఘనంగా సత్కరించారు..

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కలెక్టర్.



**లక్షెట్టిపేట,జూలై 31 (ప్రజాజ్యోతి)** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వర్షాల దృష్ట్యా మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ లతో కలిసి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీ గా చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు చెత్త సేకరణ, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని పాతకొమ్ముగూడెం గ్రామంలోని చెరువును మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ తో కలిసి పరిశీలించారు. చెరువు పరిస్థితి, నీటి నిల్వలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు తమ ఇండ్లను నిర్ణీత విస్తీర్ణంలో త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మండల కేంద్రంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బంది హాజరు, పారిశుద్ధ్య నిర్వహణ, ఓ.పి., ల్యాబ్, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టీ ఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, నాయకులు దొంత నర్సయ్య, వెంకటస్వామి గౌడ్, పెండెం రాజు, సర్పంచ్ నలిమేల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీల్లో డ్రోన్, ఈవీ కోర్సులు.. నైపుణ్యాభివృద్ధిపై సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు

**పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి**





**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను మరింత విస్తరించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శక్తి శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు), టామ్‌కామ్ బలోపేతం, ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, విదేశీ ఉపాధి అవకాశాల కల్పన తదితర అంశాలపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, శాఖ కార్యదర్శి హరిచందన ఐఏఎస్, టామ్‌కామ్ మేనేజింగ్ డైరెక్టర్ కాంతి వెస్లీ ఐఏఎస్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిశోధనలకు ప్రోత్సాహం కల్పించే ప్రత్యేక రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు, ఆవిష్కరణలు జరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ పరిశ్రమలు, కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. దీనివల్ల విద్యార్థులు విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రాయోగిక అనుభవాన్ని పొందగలరన్నారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో (ఏటీసీలు) భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాల) సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీకి సంబంధించిన ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విదేశీ ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు టామ్‌కామ్‌ను బలోపేతం చేయాలని సీఎం స్పష్టం చేశారు. పాస్‌పోర్టు ప్రక్రియ నుంచి విదేశీ కంపెనీల్లో ఉద్యోగాల కల్పన వరకు యువతకు అవసరమైన అన్ని సేవలను టామ్‌కామ్ ద్వారా అందించేలా వ్యవస్థను అభివృద్ధి చేయాలని సూచించారు. అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విదేశీ భాషల బోధన కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో నర్సింగ్ వృత్తికి పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అవసరానికి అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలకు అనుమతులు మంజూరు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ నిర్ణయాలు రాష్ట్ర యువతకు నైపుణ్యాభివృద్ధితో పాటు దేశ, విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడనున్నాయి.

# డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్ణీత గడువుకంటే ముందుగానే పూర్తి చేసేలా అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు సమక్షంలో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అనామోలీస్ (వ్యత్యాసాలు) అధికంగా ఉన్నాయని, డిజిటలైజేషన్ పూర్తయిన అనంతరం సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందులో పేర్కొన్న ధ్రువపత్రాలు సమర్పిస్తే ఓటు హక్కు కొనసాగుతుందని స్పష్టం చేశారు. డబుల్, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల పేర్లను నిబంధనల ప్రకారం తొలగిస్తామని తెలిపారు. ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లను గుర్తించి, బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా బూత్ స్థాయి అధికారులకు ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిజిటలైజేషన్ పూర్తయిన అనంతరం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడతామని, ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కలిగి ఉండేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు .ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీ మహిళల రిజర్వేషన్లు రద్దు చేస్తే భవిష్యత్తు అంధకారమే

"రిజర్వేషన్ భిక్ష కాదు... అది మా రాజ్యాంగ హక్కు

రాష్ట్ర ఉద్యమ పోరాట సంఘం బీసీ మహిళా కన్వీనర్, న్యాయవాది పేరం అలేఖ్య



**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):** బీసీ మహిళల రిజర్వేషన్లను రద్దు చేయాలనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ పోరాట సంఘం బీసీ మహిళా కన్వీనర్, న్యాయవాది పేరం అలేఖ్య అన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15(3), 15(4), 16(4), 243డి, 243టి ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం రాష్ట్ర బాధ్యత అని అన్నారు. అలాగే, 1992లో వచ్చిన ఇందిరా సహాని కేసు తీర్పులో కూడా వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకురావడమే నిజమైన సమానత్వమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని గుర్తు చేశారు. రిజర్వేషన్లు దయాదాక్షిణ్యాలు కాదని, శతాబ్దాలుగా జరిగిన సామాజిక అన్యాయానికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. బీసీ మహిళలు కుల వివక్ష, లింగ వివక్ష అనే ద్వంద్వ వివక్షను ఎదుర్కొంటున్న వర్గమన్నారు. రిజర్వేషన్ల కారణంగానే నేడు బీసీ మహిళల పిల్లలు డాక్టర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు వంటి ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళలకు కల్పించిన రిజర్వేషన్ల వల్ల బీసీ మహిళలకు ప్రజాప్రతినిధులుగా అవకాశాలు లభించాయని, రిజర్వేషన్లు తొలగిస్తే ఆ ప్రాతినిధ్యం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీ మహిళల అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటాయని, ముఖ్యంగా గ్రూప్-1, గ్రూప్-2, ఉపాధ్యాయ, పోలీసు ఉద్యోగాల్లో వారికి లభిస్తున్న అవకాశాలు తగ్గిపోతాయని పేర్కొన్నారు. అలాగే ఆస్తి హక్కులు, సామాజిక భద్రత వంటి అంశాల్లో కూడా మహిళలు మరింత వెనుకబడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. "రిజర్వేషన్ భిక్ష కాదు... అది మా రాజ్యాంగ హక్కు. బీసీ మహిళల రిజర్వేషన్లను ఏ పరిస్థితుల్లోనూ తగ్గించకూడదు. అవసరమైతే 50 శాతానికి పెంచాలి. బీసీ మహిళల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే కోర్టుల్లో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేసి పోరాటం కొనసాగిస్తాం" అని పేరం అలేఖ్య స్పష్టం చేశారు.

## బెల్లంపల్లి కొత్త బస్టాండ్‌లో ఏర్పడిన భారీ గుంత

ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. మణిరాం సింగ్



**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కన్నాల బస్తీ పరిధిలోని కొత్త బస్టాండ్ మధ్యలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భారీ లోతైన గుంత ఏర్పడిందని, దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. మణిరాం సింగ్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఈ గుంత ఏర్పడడానికి కారణం పందికొక్కులు తవ్వడమా, లేక గతంలో ఈ ప్రాంతంలో ఉన్న అండర్‌గ్రౌండ్ గనుల్లో బొగ్గు వెలికితీత (డీ-పిల్లరింగ్) కారణంగా భూకుంగుదల జరిగిందా అనే అంశాన్ని ఆర్టీసీ సీఎండీ, సంబంధిత సివిల్ విభాగం అధికారులు, స్థానిక రెవెన్యూ అధికారులు, సబ్ కలెక్టర్ సంయుక్తంగా పరిశీలించాలని కోరారు. కొత్త బస్టాండ్ నుంచి ప్రతిరోజూ మహారాష్ట్ర, హైదరాబాద్‌తో పాటు బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలకు వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని, సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాలకు కూడా విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో బస్టాండ్ పరిసర ప్రాంతాన్ని నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో బెల్లంపల్లి ప్రాంతంలోని 44 డిప్, శాంతిఖని తదితర అండర్‌గ్రౌండ్ గనులు ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉన్నందున, మూసివేసిన గనుల ప్రాంతాలను అబాండెడ్ మైన్సా గుర్తించి, డీజీఎంఎస్ మార్గదర్శకాల మేరకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజలు ఆ ప్రాంతాల్లోకి వెళ్లకుండా సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్టాండ్‌లో ఏర్పడిన గుంతను వెంటనే పూడ్చివేసి, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే తాత్కాలికంగా సింగరేణికి చెందిన ఖాళీ భవనాలు లేదా స్థలాల్లో బస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే తక్షణమే ఘటనాస్థలాన్ని సందర్శించి, ప్రజల్లో నెలకొన్న ఆందోళనను నివారించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల దుర్గయ్య, ఆర్. హరిబాబు, మల్లయ్య, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు పోచమల్లు పాల్గొన్నారు .

## ఆగస్టు నెలలో 12 ప్రత్యేక యూడీఐడీ, సదారం వైద్య శిబిరాలు

దివ్యాంగులు నిర్ణీత తేదీల్లో హాజరుకావాలి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి

**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):** దివ్యాంగులకు యూనిక్ డిసేబిలిటీ ఐడీ (యూడీఐడీ), సదారం వైద్య ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఆగస్టు నెలలో 12 ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి తెలిపారు. ఈ శిబిరాలు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మంచి ర్యాలలో నిర్వహించబడతాయని అన్నారు. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 3, 5, 18, 20, 22, 24 తేదీల్లో లోకోమోటర్/ ఆర్థో విభా గానికి, ఆగస్టు 4న కోడింగ్ కమ్ సివిల్ సర్జరీ విభాగానికి, ఆగస్టు 7, 13 తేదీల్లో వినికిడి లోపం, మల్టిపుల్ ఓ భాషా లోపాలు విభాగాలకు, ఆగస్టు 12, 25 తేదీల్లో దృష్టి లోపం విభాగానికి, ఆగస్టు 27న మానసిక ఆరోగ్యం, మానసిక వైకల్యాలు విభాగానికి సంబంధించిన వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు జూలై 31వ తేదీ వరకు మీ సేవ కేంద్రాల ద్వారా యూడీఐడీ/ సదారం పోర్టల్‌లో నమోదు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే ఈ వైద్య శిబిరాలకు అర్హులని, అర్హులైన దివ్యాంగులు తమకు సంబంధించిన వైద్య శిబిరం నిర్వహించే తేదీన అవసరమైన ధ్రువపత్రాలతో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మంచిర్యాలకు హాజరై వైద్య పరీక్షలు పూర్తి చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మార్కెట్ మధ్యలో మృత్యు గుంతలు..! నాళాల కబ్జాలతో రోడ్లు చెరువులు...

పట్టించుకోని అధికారులు

ప్రజల ప్రాణాలతో చెలగాటమా..? వ్యాపారస్తుల అక్రమాలపై చర్యలేవీ?

**మందమర్రి టౌన్ జులై 31 ప్రజా జ్యోతి** మందమర్రి మార్కెట్ నడిబొడ్డున ఏర్పడిన భారీ గుంతలు నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం కళ్లుమూసుకుని కూర్చోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. వర్షం పడితే మార్కెట్ రోడ్డు మొత్తం చెరువును తలపిస్తూ నీటితో నిండిపోతోంది. నీటి అడుగున ఉన్న గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మార్కెట్‌కు ఇరువైపులా ఉండాల్సిన మున్సిపల్ నాళాలను కొందరు వ్యాపారస్తులు తమ దుకాణాల విస్తరణ పేరుతో పూర్తిగా మూసివేశారు. బేస్‌మెంట్‌లు, షెడ్లు, మెట్లు నిర్మించి నాళాలపై శాశ్వత ఆక్రమణలు చేయడంతో వర్షపు నీరు వెళ్లే మార్గమే లేకుండా పోయింది. ఫలితంగా నీరు రోడ్లపైనే నిలిచిపోయి గుంతలను మరింత ప్రమాదకరంగా మారుస్తోంది. అక్రమ నిర్మాణాలు కళ్లముందే జరుగుతున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్న ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. సాధారణ ప్రజలు చిన్న నిర్మాణం చేసినా నోటీసులు ఇచ్చే అధికారులు, నాళాలను ఆక్రమించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నా



యి. వ్యాపారుల స్వార్థం, అధికారుల నిర్లక్ష్యం కలిసి మార్కెట్‌ను ప్రమాదాల కేంద్రంగా మార్చేశాయని స్థానికులు మండిపడుతున్నారు. ప్రతిరోజూ వందలాది మంది రాకపోకలు సాగించే ఈ ప్రాంతంలో ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మార్కెట్‌కు ఇరువైపులా ఉన్న నాళాలపై అక్రమ ఆక్రమణలను తొలగించాలని, మూసివేసిన డ్రైనేజీలను తెరవాలని, రోడ్లపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చాలని, వర్షపు నీరు నిల్వ లేకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు... ప్రాణనష్టం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి జూలై 31, ప్రజా జ్యోతి** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 9న జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యనిర్వహణ కమిటీ ప్రతినిధులతో కలిసి ఛలో మంచిర్యాల కార్యక్రమ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు. ఆదివాసీలకు విద్య, వైద్యం, ఉపాధి, గృహ వసతి, త్రాగునీరు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవంఛలో



మంచిర్యాల ర్యాలీ, సభ కార్యక్రమాలను విజయ వంతం చేయాలని, ఆదివాసీ కళలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబిం బించేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్య నిర్వహణ కమిటీ ప్రతినిధులు తట్ర అర్జున్, నైతం లక్ష్మణ్, సోయం జంగు, కుడిమేత తిరుపతి, గంజి రాజన్న, ఆడ జంగు, పెంద్రం హనుమంతు, కొడప అనిల్, కుర్సెంగ వెంకటేష్, పల్లె పృథ్వీరాజ్, మడావి వెంకటేష్, పెంద్రం తిరుపతి, గావుడె శ్రావణ్, మేసినేని అరుణ్, గెడం ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఎంపీడీవో కు ఘన వీడ్కోలు

38 ఏళ్లకు పైగా ప్రజాసేవకు ముగింపు

భావోద్వేగాల మధ్య పదవీ విరమణ సన్మానం



**జైపూర్, జూలై 31:** ప్రజా జ్యోతి జైపూర్ మండల అభివృద్ధికి విశేష సేవలందించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గుర్రం సత్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం దుబ్బపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పీఎల్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా మండల స్థాయి అధికారులు పోలీసు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు, పాత్రికేయులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.
ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గుర్రం సత్యనారాయణ సేవాభావంతో క్రమశిక్షణతో ప్రజల సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పనిచేసి పంచాయతీరాజ్ శాఖలో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.అనంతరం గుర్రం సత్యనారాయణ--ప్రసన్నారాణి దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్,డిప్యూటీ సీఈఓ,సీఐ నవీన్ కుమార్,తహసీల్దార్ వనజా రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు,చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందుపట్ల పాపిరెడ్డి,వివిధ మండలాల ఎంపీడీవోలు,ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు,మండల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన అధికారిని ఘనంగా సత్కరించారు.

## మంచిర్యాల పట్టణంలో రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేత

మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్

**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ మంచిర్యాల పట్టణ ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాలగట్టు వద్ద మంచిర్యాల నగరపాలక సంస్థకు చెందిన ప్రధాన తాగునీటి పైప్‌లైన్ లీకేజీకి గురైనందున అత్యవసర మరమ్మతు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జూలై 30, 31 తేదీల్లో (రెండు రోజులు) పట్టణంలోని పలు ప్రాంతాలకు మున్సిపల్ తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని, అవసరమైన మేరకు ముందుగానే తాగునీటిని నిల్వ చేసుకోవాలని, తాత్కాలిక అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని మంచిర్యాల నగర పాలక సంస్థ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



# ఓపెన్ యూనివర్సిటీ పోస్టర్ విడుదల

--చివరితేదీ ఆగస్టు 7

**లక్షెట్టిపేట జూలై 31(ప్రజాజ్యోతి)** అంబేద్కర్ యూనివర్సిటీ పోస్టర్లు శుక్రవారం విడుదల చేశారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్ మరియు కళాశాల బోధనా సిబ్బంది కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్ల పోస్టర్ ను శుక్రవారం కళాశాలలో విడుదల చేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చేరడానికి ఆగస్టు 7 చివరితేదీ అని దూరవిద్యలో డిగ్రీ చదవాలనుకునే అభ్యర్థులు ఆగస్టు 7వ తేదీలోగా అన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా. సంతోష్ మహాత్మా మరియు ఓపెన్ యూనివర్సిటీ లెర్నర్ సపోర్ట్ సెంటర్ (స్టడీ సెంటర్) కోఆర్డినేటర్ డా. తన్నీరు సురేష్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట కేంద్రంగా నడుస్తున్న డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లెర్నర్ సపోర్ట్ సెంటర్ (స్టడీ సెంటర్) నెంబర్ 232 లో బీ ఏ బీకామ్ , బీ ఎస్ సీ అన్ని కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు, కార్మికులు, గృహిణులు చదువు మధ్యలో ఆపివేసి మళ్ళీ కొనసాగించాలని ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు ఎవరైనా డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లెర్నర్ సపోర్ట్ సెంటర్ (స్టడీ సెంటర్) నెంబర్ 232 లో డిగ్రీలో అడ్మిషన్ పొందడం ద్వారా చదువు పూర్తి చేసి డా. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సర్టిఫికెట్ పొందవచ్చు. డా. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సర్టిఫికెట్ యూజీసి గుర్తింపు పొందినది మరియు కేంద్ర మూల్యాంకన సంస్థ న్యాక్ చే గుర్తింపు పొందిన యూనివర్సిటీ. ఇందులో చదువు పూర్తి చేసిన వారు రెగ్యులర్ డిగ్రీ



చదివిన వారితో సమానంగా అన్ని రకాల అవకాశాలకు అర్హులు అవుతారు. అంతేకాకుండా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారు డిగ్రీ పూర్తయిన తర్వాత అందించే ఉద్యోగ ప్లేస్ మెంట్ కోసం అర్హత పొందుతారు. పని చేసుకుంటూనే చదువుకునే అవకాశాన్ని ఓపెన్ యూనివర్సిటీ కల్పిస్తుంది ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. డా. బి ఆర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందడానికి యూనివర్సిటీ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో ఆగస్టు 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 8790569436 మరియు 9032689657మొబైల్ నెంబర్ లో సంప్రదించవచ్చు లేదా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని డా. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను అన్ని పనిదినాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్వయంగా సందర్శించి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చు. ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. మహాత్మా సంతోష్, కోఆర్డినేటర్ డా. తన్నీరు సురేష్ అధ్యాపకులు డా. సంతోష్ కుమార్, డా. తిరుపతి జాడి శంకరయ్య, లైబ్రేరియన్ నాగేశ్వర్, సంధ్యారాణి, రాజ్ కుమార్, మల్లయ్య , శ్రీనివాస్, కవిత ఓపెన్ యూనివర్సిటీ బోధనేతర సిబ్బంది సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఒక వైపు రాయలసీమ... మరో వైపు ఉత్తరాంధ్ర...

## అంతు చిక్కని జగన్ వ్యూహం

**విజయవాడ :** ప్రాంతీయ సెంటిమెంట్లను రగిల్చి రాజకీయ ప్రయోజనం పొందాలనుకోవడం ప్రజాస్వామ్యంలో కొత్తేమీ కాదు. అయితే, ఒకే రాజకీయాధికారం కోసం ఒకే పార్టీ ఒకే సమయంలో వేర్వేరు ప్రాంతాల్లో భిన్నమైన, వివాదాస్పదమైన డిమాండ్లను తెరపైకి తెచ్చే వ్యూహాలు అరుదుగా కనిపిస్తాయి. వైఎస్సార్‌సీపీ ప్రస్తుతం అమలు చేస్తున్నట్లుగా భావిస్తున్న వ్యూహం సరిగ్గా ఈ తరహాకే చెందినది. ఒకవైపు రాయలసీమ అన్యాయం పేరుతో ప్రత్యేక రాష్ట్ర హోదా అనే నినాదాలను సజ్జల రామకృష్ణారెడ్డి వంటి నేతల ద్వారా ప్రోత్సహిస్తూ, మరోవైపు ఉత్తరాంధ్రలో ధర్మాన ప్రసాదరావు వంటి సీనియర్ నేతలతో ప్రత్యేక ఉత్తరాంధ్ర సెంటిమెంట్‌ను రగిలించే ప్రయత్నాలు చేస్తున్నారు.ప్రజల వాస్తవ అవసరాలు, వారి ఆలోచనా ధోరణితో సంబంధం లేకుండా కేవలం సొంత మీడియా, సోషల్ మీడియా నెట్‌వర్క్‌ల ద్వారా తమ అభిప్రాయాలను ప్రజలపై రుద్దవచ్చన్న ధీమా ఈ తరహా వ్యూహాలకు మూలధనం. సమాజంలో ప్రాంతీయ అసమానతలు ఉన్నప్పుడు వాటిని పరిష్కరించే సమగ్ర ప్రణాళికలు రూపొందించడం బాధ్యతాయుతమైన రాజకీయం అవుతుంది. కానీ, ప్రాంతాల మధ్య వైషమ్యాలను రగిల్చడం పొలిటికల్ ప్రాక్సీ డ్రామాను తలపిస్తోంది. ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేస్తే తమకు రాజకీయంగా మేలు అనుకుంటున్నారు.ఈ తరహా ప్రాంతీయ విద్వేష వ్యూహం రాజకీయంగా తగలబెట్టేలా మారే ముప్పు ఎక్కువ. 2019-2024 మధ్య కాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రాజధానుల ప్రయోగం దీనికి ప్రత్యక్ష నిదర్శనం. పరిపాలనా వికేంద్రీకరణ అనే ఆకర్షణీయమైన పదబంధం వెనుక అమరావతి, విశాఖపట్నం, కర్నూలు ప్రాంతాల మధ్య ప్రాంతీయ విభజనలను రగిల్చారనే భావన ప్రజల్లో బలంగా నాటుకుంది. ఫలితంగా, ఏ ఒక్క ప్రాంతంలోనూ వైఎస్సార్‌సీపీకి స్పష్టమైన విశ్వసనీయత దక్కకపోగా, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది.ఒకసారి దెబ్బతిన్న వ్యూహాన్నే మళ్లీ కొత్త సీసాలో పాత మద్యంలా మార్చి ప్రయోగించడం పార్టీ భవిష్యత్తుకే ప్రమాదకరం. తమపై తామే పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకోవడం లాంటి ఈ తీరు వల్ల గతంలో వచ్చిన చేదు అనుభవాల నుంచి నాయకత్వం పాఠాలు నేర్చుకోలేదనే సంకేతం ప్రజల్లోకి వెళ్తుంది. మూడు రాజధానుల అంశంపై ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఇప్పటికే రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లగా, ఇప్పుడు మళ్లీ రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ఉద్యమాల పేరుతో ప్రాంతీయ కార్డ్‌ను ఉపయోగిస్తే మిగిలిన కొద్దిపాటి రాజకీయ స్థానం కూడా కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఇప్పుడు ఓటర్లు వైరల్ కంటెంట్‌కే పరిమితం కావడం లేదు.. గందరగోళం సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనుకునే వ్యూహాలు సుదీర్ఘకాలంలో వికటిస్తాయి. సెంటిమెంట్ రాజకీయాల కంటే అభివృద్ధి, ఆర్థిక పురోగతి, స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలకే ప్రజలు ప్రాధాన్యమిస్తున్న తరుణంలో, ప్రాంతాల మధ్య విద్వేషాలను ప్రోత్సహించే విధానం వైఎస్సార్‌సీపీని మరింత రాజకీయంగా ఒంటరిని చేసే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

## రేవంత్ లో ఫైర్ తగ్గుతుందా...

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శైలి అనగానే ఎవరికైనా గుర్తొచ్చేది ఆయన దూకుడు, ప్రత్యర్థులపై విరుచుకుపడే నిరంతర ఎదురుదాడి. విపక్ష హోదాలో ఉన్నా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నా ఆయన వైఖరి ఎప్పుడూ అఫెన్సివ్‌గానే ఉండేది. అయితే, ఇటీవల సొంత నియోజకవర్గం కొడంగల్ సమావేశాల్లోనూ, ఇతర బహిరంగ వేదికలపైనా ఆయన మాట్లాడిన మాటలు రాజకీయ వర్గాల్లో సరికొత్త చర్చకు తెరలేపాయి. కొడంగల్ సహా పలు సభల్లో తనపై కుట్రలు చేస్తున్నారని అంటున్నారు. విపక్షాలు నన్ను పని చేసుకోనివ్వాలి.. నా గొంతు నొక్కాలని చూస్తున్నారు అంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు ఆయన నిరంతర ఫైరింగ్ టోన్‌కు భిన్నంగా, ఒక రకమైన ఆవేదనను లేదా ఆత్మరక్షణ ధోరణిని ప్రతిబింబిస్తున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ మార్పు వెనుక ఉన్న ప్రధాన కారణాలను పరిశీలిస్తే.. పరిపాలనలో ఎదురవుతున్న క్షేత్రస్థాయి సవాళ్లే మొదటిది. ఎన్నికల హామీలుగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో నెరవేర్చడంలో ఎదురవుతున్న ఆర్థిక పరిమితులు, ఉపాధి హామీలు, పింఛన్ల పంపిణీపై విపక్షాల నుంచి వస్తున్న నిరంతర ఒత్తిడి ఒకవైపు కాగా హైడ్రా సృష్టించిన కలకలం, ప్రభుత్వాన్ని కొంత రక్షణాత్మక వైఖరిలోకి నెట్టాయి. గడిచిన ఎనిమిది-తొమ్మిది నెలల పాలనలో ఊహించిన వేగంతో ప్రాజెక్టులు ముందుకు సాగకపోవడం, అనుకున్న స్థాయిలో నిధుల సమీకరణ కాకపోవడం వల్ల వచ్చిన అసంతృప్తి రేవంత్ రెడ్డి స్పీచ్‌లలో ప్రతిబింబిస్తోందని విశ్లేషకులు

## చెన్నూర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను వంద పూర్తి చేసిన బీఎల్‌వోలు, బీఎల్ఏలకు ఘన సన్మానం



**మంచిర్యాల, జూలై 31 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 186, 191, 192, 194 పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక సవరణ ప్రక్రియను వంద శాతం విజయవంతంగా పూర్తి చేసిన బీఎల్‌వోలు, బీఎల్ఏలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోట్య నాయక్, డీసీసీ మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ & చెన్నూర్ బ్లాక్ ఇన్‌చార్జ్ పుల్లూరి లక్ష్మణ్, చెన్నూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్, మూడో వార్డు కౌన్సిలర్ అంబటి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఎల్‌వోలు గడ్డం మమత, చకిన అనూష, తోట లావణ్య, ఎస్కే రజియా సుల్తానాలను, బీఎల్ఏలు గుండేటి మధు, సయ్యద్ సాహిర్, ఎం.డి. వసీం, ఎం.డి. సుల్తాన్లను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి లక్ష్యాన్ని పూర్తిచేసిన బీఎల్‌వోలు, బీఎల్ఏలను అభినందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో వారి సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాతర్ల నాగరాజు, చెన్నూరి రాజేష్, సుశీల్, ఖలీల్, లింగంపల్లి మహేష్ (చెన్నూర్ టౌన్ కన్వీనర్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్), కొండు వెంకటేష్ (డీసీసీ సెక్రటరీ, చెన్నూర్ మండల ఇన్‌చార్జ్), బాప గౌడ్ (చెన్నూర్ మండల అధ్యక్షుడు), కాట్రాల మల్లయ్య (కోటపల్లి మండల అధ్యక్షుడు), ఇబ్రహీం షరీఫ్, దాసరి కమలాకర్, ఎం.డి. అయూబ్, చింతకింది ప్రశాంత్, అంబటి మహేందర్, జాడి శ్రవణ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడు చెదిరింది!

## గుండె పగిలింది!

**వర్షాలకు కూలిన ఇల్లు. వికలాంగుడి కన్నీటి బాధ**

**ప్రభుత్వం ఆదుకోవాలని బాధ్యతుని ఆవేదన**





**కెరమెరి, జూలై31(ప్రజా జ్యోతి** కెరమెరి మండలం తుమ్మగూడ గ్రామపంచాయతీలో నాల్గు రోజులు కురిసిన భారీ వర్షాలకు కారణంగా తుమ్మగూడ గ్రామానికి చెందిన ధారావత్ తిరుపతి (వికలాంగుడు) ఇల్లు గురువారం రాత్రి కుప్ప కూలింది. గతంలో బాధితుడి తల్లిదండ్రులు మృత్యువాత పడగా అనాథగా మారిన తిరుపతి ఒక్కడే తమ బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. నడవలేని స్థితిలో తనకు ఉన్న ఇల్లు కాస్త వర్షాలకు కుప్పకూలడంతో కన్నీటి పర్యంతమవుతున్నాడు. విషయం తెలుసుకున్న జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ బాధితుడి వద్దకు వెళ్లి స్వయంగా కలిసి ఓదార్చారు. జరిగిన ఘటనను రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారు. ప్రభుత్వం స్పందించి బాధితుడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకొని ఆదుకోవాలని ఆయన జిల్లా యంత్రాంగాన్ని విజ్ఞప్తి చేశారు.